# పరిచయము

ఎక్కువమంది బైబిలు విద్యార్థులు ఏదో ఒక సమయంలో "బైబిలు ఖచ్చితమైన, తప్పులేని దేవుని వాక్యమేనా?" అనే ఒక పెద్ద ప్రశ్నను ఆలోచించియుంటారు. రాదగిన యితర ప్రశ్నలు ఈ క్రింది విధంగా ఉంటాయి: "యేసును గూర్చియు, సంఘమును గూర్చియు నిర్దిష్టమైన, హెచ్చుతగ్గులు లేని సమాచారాన్ని యిస్తుందనీ, క్రీస్తుబోధను గూర్చియు, అవసరమైన నీతి శాస్త్రము, నడత అనేవాటిని గూర్చియు ప్రత్యేకమైన మార్గదర్శనమివ్వగలది బైబిలు అని మనం నమ్మవచ్చా?"

బైబిలు దేవునిచే యివ్వబడింది. తరతరాలుగా ఒకరినుండి ఒకరికి అందింపబడినదై నమ్మదగిన విధానంలో అది భద్రపరచబడియున్నది. గనుక, సరిగా తర్జుమా చేయబడి, తగిన విధంగా వ్యాఖ్యానించబడినప్పుడు, దాని సందేశము దేవుడు కోరిన నైతిక ప్రమాణమే ఔతుంది. క్రొత్త నిబంధన క్రీస్తు గావించిన ఏకైక బోధన. ఈ పాఠంలో, బైబిలు దైవ ప్రేరేపణను, అధికారమును గూర్చి మనం ఆలోచించుదాం.

## "దైవ ప్రేరేపణ" కుగల విశాలమైన నిర్వచనం

ఎన్నిక చేసుకున్న పురుషులలో జరిగించిన పరిశుద్ధాత్మ క్రియవలన బైబిలు ఇవ్వబడింది. దేవుని తలంపును వారికి తెలుపుతూ దైవ సత్యాన్ని దోషం లేకుండా తగిన పదాలతో ఉపయోగించే సామర్థ్యాన్ని వారికి కలిగించింది. "దైవ ప్రేరేపణ" (inspiration) అనేది "లోనికి ఊదు" (*in* and *spiro*) అన్న లాటిను పదంనుంచి, ("God-spirited" or "God-breathed") "దేవుడు ఊపిరి పోసెను" అని అర్థమిచ్చునట్టి గ్రీకు పదమునుండి (*theopneustos*) వచ్చింది. బైబిలు లేఖకులలో దేవుడు పరిశుద్ధాత్మను నిలిపి, ఆయన ద్వారా, బైబిలు వ్రాసేలా వారిని నడిపించాడు. ఆలాగున "దేవుడు తన ఆత్మను వారిలోనికి ఊది, దోషం లేకుండ దైవ సత్యాన్ని పొంది అందించడానికి సామర్థ్యం కలిగించిన విధానాన్ని "దైవ ప్రేరేపణ" అని నిర్వచింపవచ్చు. బైబిలు దేవుడు మాట్లాడేదే!

బైబిలును రాసినవారు తామెరిగిన వాస్తవాలను, దైవ ప్రేరణ లేక ఎరుగని విషయాలను కూడా రాశారు. వారు ఎరిగిన వాస్తవాలు వ్యక్తిగతంగా గమనించినవి గాని, ఉనికిలోని డాక్యుమెంట్స్‌నుండిగాని, లేక మౌఖికంగా అందింపబడిన పారంపర్యాలనుండిగాని వ్రాశారు. వారు వ్రాసిన దానిలో ఎక్కువ తొలిసారిగా దేవునినుండి బయల్పాటువలన

అందింపబడిందే. అటు వారు ఎరిగిన వాస్తవాలను వ్రాసినా లేక ప్రత్యక్షతను వ్రాసినా, సత్యాన్ని మాత్రమే తెలియజేస్తూ, అందించేదానిలో దోషం లేకుండ దైవ ప్రేరేపణ వారిని నడిపించింది.

## దైవ ప్రేరేపణను గూర్చి బైబిలు చెప్పుకునేవి

బైబిలు దైవ ప్రేరణ కలిగి ఉన్నట్టుగా తెలుపుకుంది. "బైబిలు దైవ ప్రేరేపితమైనదని నేను నమ్ముతున్నాను, బైబిలు దైవ ప్రేరేపితమైనదని ఎందుకు నమ్ముతున్నానంటే, అది అలా చెప్పుకొంటుంది గనుక" ఈ రీతిగా చెప్పుకోడమే చాలిన ఆధారం కాదు. బైబిలు తనకు తానుగా ఉద్ఘాటించిన ఉదాహరణల పట్టికలే బైబిలు దేవ ప్రేరితమైందనడానికి ఋజువులు. అయినా, బైబిలు దేవుని గ్రంథమని చెప్పుకొనే డేటా సపోర్టే బైబిలు దైవ ప్రేరేపణకు ప్రధాన భాగమైయుంది.

### పాత నిబంధన కొరకు చెప్పుకొన్నవి (క్లెయిమ్స్)

పాత నిబంధన దేవుని మాటలని 3,800 కంటే పైగా నిరూపించింది. పాత నిబంధన ప్రతిలో సగటున పేజీకి 21/2 నుండి 3 శాతంవరకు యిలా చెప్పుకొనడం జరిగింది. "యెహోవా మోషేకు సెలవిచ్చినదేమనగా," లేక మోషే దేవుని మాటలను పునరుచ్చ రిస్తున్నట్టు కాండ పంచకంలోనే 420 సార్లు చెప్పుకొంది (నిర్గమ. 17:14; 19:6, 7; 20:1; 24:4, 7; 35:27). కీర్తన. 119లో "యెహోవా మాట (లేక మాటలు)" అని లేఖనాలను లేఖకుడు ఇరవైనాలుగు సార్లు పిలిచాడు. లేఖనాల పట్ల ఈ నిరూపణ కోసం అదే లేఖకుడు ఆయా ప్రయోగాలతో 175 సార్లు చేశాడు. వారు రాసిందిగాని పలికిందిగాని దేవుడు తనతో మాట్లాడిందే అని ప్రవక్తలు చెప్పుకున్నారు. యెషయా 120 సార్లు, యిర్మీయా 430 సార్లు, యెహెజ్కేలు 329 సార్లు, ఆమోసు 53 సార్లు, హగ్గయి 27 సార్లు, మరియు జెకర్యా 53 సార్లు అలా చెప్పుకొనడం జరిగింది.

పాత నిబంధన దేవుడు పలికిందేయని క్రీస్తు ప్రకటించాడు. "తల్లిదండ్రులను ఘనపరచుమనియు, తండ్రినైనను తల్లినైనను దూషించువాడు తప్పక మరణము పొందవలెననియు దేవుడు సెలవిచ్చెను" అని ఆయన పరిసయ్యులతో చెప్పాడు (మత్తయి 15:4). ఈ కంబైండ్ కొటేషన్‌లో (నిర్గమ. 20:12; 21:17; ద్వితీయో. 5:16; లేవీయ. 20:9), ఈ రచనలు దేవుని వాక్యమని యేసు ప్రకటించాడు. ఆది. 2:24నుండి పేర్కొంటూ, ఆయన యిలా అన్నారు, "సృజించినవాడు ఆదినుండి వారిని పురుషునిగాను స్త్రీనిగాను సృజించెననియు – ఇందునిమిత్తము పురుషుడు తలిదండ్రులను విడిచి తన భార్యను హత్తుకొనును, వారిద్దరును ఏకశరీరముగా ఉందురని చెప్పెననియు మీరు చదువ లేదా?" (మత్తయి 19:4, 5).

ఆరంభంలో శిష్యులు కీర్తన. 2:1ని దావీదు రాసినట్టు విశ్వసించారు. దానిని దేవునికి ఆరోపించి పరిశుద్ధాత్మ పలుకులు నమ్మారు. వారు ఈలాగున ప్రార్థించారు, "–నాథా, నీవు ఆకాశమును భూమిని సముద్రమును వాటిలోని సమస్తమును కలుగజేసినవాడవు.

–అన్యజనులు ఏల అల్లరి చేసిరి? ప్రజలెందుకు వ్యర్థమైన ఆలోచనలు పెట్టుకొనిరి? **ప్రభువు**మీదను ఆయన క్రీస్తుమీదను భూరాజులు లేచిరి, అధికారులును ఏకముగా కూడుకొనిరి అని నీవు పరిశుద్ధాత్మ ద్వారా **మా తండ్రియు నీ సేవకుడునైన దావీదు నోట పలికించితివి**" (అపొ. 4:24బి–26). అపొ. 13:33–35లో, యెషయా 55:3 ప్రతిపాదనను, కీర్తన. 16:10లో ఉన్నదాన్నీ పౌలు దేవునికి ఆరోపించాడు.

"లేఖనము" అనే పదంతో పౌలు పాత నిబంధనను సూచించి, అది దైవావేశం వలన కలిగిందని చెప్పాడు (2 తిమోతి 3:16, 17). "ఒకడు తన ఊహనుబట్టి చెప్పుట వలన లేఖనములో ఏ ప్రవచనము పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడును మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదుగాని మనుష్యులు పరిశుద్ధాత్మ వలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి" అని పేతురు ప్రకటించాడు (2 పేతురు 1:20, 21).

## క్రొత్త నిబంధన కొరకు చెప్పుకొన్నవి (క్లెయిమ్స్)

క్రీస్తు మరియు అపొస్తలులు చెప్పిన బోధలను "దేవుని వాక్యాలు" లేక పరలోకము నుంచి వచ్చిన మార్గదర్శినులు అని అంటారు. యేసు ప్రసంగించినప్పుడు, బైబిలు యిలా అంది: "జనసమూహము దేవుని వాక్యము వినుచు ఆయనమీద పడుచుండగా, ..." (లూకా 5:1). ఆయన నిత్య సత్యమైయున్నట్టు యేసే ప్రకటించుకున్నాడు (యోహాను 14:6). "... తండ్రి నాకు నేర్పినట్టు ఈ సంగతులు మాటలాడు" చున్నానని ఆయన చెప్పాడు (యోహాను 8:28). తన వీడ్కోలు ప్రార్థనలో, "నీవు నాకు అనుగ్రహించిన మాటలు నేను వారికిచ్చి యున్నాను; వారా మాటలను అంగీకరించి ... వారికి నీ వాక్యమిచ్చియున్నాను" అని చెప్పాడు (యోహాను 17:8–14).

యేసు తన సంఘమును కట్టుదునని చెప్పినప్పుడు, "పరలోక రాజ్యము యొక్క తాళపు చెవులు" అపొస్తలులకిస్తానని ఆయన వాగ్దానం చేశాడు. సంఘాన్ని ఏలుబడి చేసే నియమాలకు సంబంధించి బంధించే, విడిపించే అధికారమే ఈ తాళపు చెవులని ఆయన వివరించాడు (మత్తయి 16:18, 19). ఈ పరలోకపు సందేశాన్ని వారికి తెలియజేయడానికి పరిశుద్ధాత్మను వారికి వాగ్దానం చేశాడు (యోహాను 14:26). "సత్యస్వరూపియైన **ఆత్మ** వచ్చినప్పుడు ఆయన నన్నుగూర్చి సాక్ష్యమిచ్చును. మీరు మొదటినుండి నాయొద్ద ఉన్నవారు గనుక మీరును సాక్ష్యమిత్తురు" (యోహాను 15:26, 27) అని ఆయన ఆ వాగ్దానానికి దీన్ని చేర్చాడు. తరువాత ఆయన యిలా వాగ్దానం చేశాడు, "అయితే ఆయన, అనగా సత్య స్వరూపియైన **ఆత్మ** వచ్చినప్పుడు మిమ్మును సర్వ సత్యములోనికి నడిపించును; ఆయన తనంతట తానే యేమియు బోధింపక, వేటిని వినునో వాటిని బోధించి సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును. ఆయన నా వాటిలోనివి తీసికొని మీకు తెలియజేయును గనుక నన్ను మహిమ పరచును" (యోహాను 16:13, 14). ఈ వాగ్దానాలు ఐదు విధాలుగా ఉన్నాయి: సమస్తాన్ని వారికి బోధించడం, యేసు వారితో చెప్పిన వాటన్నిటిని వారికి జ్ఞాపకం చేయడం, యేసునుగూర్చి సాక్ష్యమివ్వడం, వారిని సర్వసత్యంలోనికి నడిపించడం, సంభవింపబోవు సంగతులను వారికి తెలియజేయడం.

ఇందులో క్రొత్త నిబంధనలోని  భాగమంతా ఉన్నట్టు రెనే పచే సూచించాడు: సువార్తలు– "పరిశుద్ధాత్మ ... నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును"; అపొస్తలుల కార్యములు – "ఆయన నన్నుగూర్చి సాక్ష్యమిచ్చును; ... మీరును సాక్ష్యమిచ్చెదరు"; ప్రతికలు – "సత్య స్వరూపియైన ఆత్మ ... మిమ్మును సర్వసత్యములోనికి నడిపించును; ... ఆయన నన్ను మహిమపరచును ..."; ప్రకటన – "సంభవింపబోవు సంగతులను మీకు తెలియజేయును."[1]

ప్రభువు వాగ్దానం చేసిన కొద్దికాలానికే, దాని నెరవేర్పును లూకా దాఖలు చేశాడు, అపొస్తలులను గూర్చి అతడు యిలా ప్రకటించాడు, "పెంతెకొస్తను పండుగదినము వచ్చినప్పుడు, ... అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ **ఆత్మ** వారికి వాక్‌శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటాలాడసాగిరి" (అపొ. 2:1–4). అలా దేవుని వాగ్దానాలు నెరవేర్చబడ్డాయి. తత్‌ఫలితంగా పలికిన మరియు వ్రాసిన సందేశం దేవుని వాక్యమనబడింది. అపొస్తలుల కార్యాలు ఈ వాస్తవాన్ని 8:14; 11:1; 12:24; 13:7, 44; 15:35 స్థిరపరుస్తాయి.

అనిశ్చితమైన మాటలలో పౌలు దైవ ప్రేరేపణనుగూర్చి చెప్పుకోలేదు. విజ్ఞాన శాస్త్ర విధానంలోగాని, లేక తాత్విక పద్ధతిలోగాని సత్యాన్ని నేర్చుకొనజాలమని దృఢంగా చెప్తూ, అతడు యిట్లన్నాడు,

> ఇందును గూర్చి దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరముకాలేదు అని వ్రాయబడియున్నది. మనకైతే దేవుడు వాటిని తన **ఆత్మ**వలన బయలుపరచి యున్నాడు; ఆ **ఆత్మ** అన్నిటిని, దేవుని మర్మములను కూడ పరిశోధించుచున్నాడు. ఒక మనుష్యుని సంగతులు అతనిలోనున్న మనుష్యాత్మకే గాని మనుష్యులలో మరి ఎవనికి తెలియును? ఆలాగే దేవుని సంగతులు దేవుని ఆత్మకే గాని మరి ఎవనికి తెలియవు. దేవునివలన మనకు దయచేయబడినవాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్యజ్ఞానము నేర్పు మాటలతోగాక **ఆత్మ** సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, **ఆత్మ** నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము (1 కొరింథీ. 2:9–13).

ఇంకను పౌలు, "నేను మీకు అప్పగించినదానిని ప్రభువువలన పొందితిని" అని చెప్పాడు (1 కొరింథీ. 11:23). తరువాత పౌలు థెస్సలొనీకయులతో యిలా అన్నాడు, "... దేవుని సువార్తను మీకు  బోధించుటకై మన దేవునియందు ధైర్యము తెచ్చుకొంటిమని మీకు తెలియును" (1 థెస్స. 2:2). "... మీరు దేవునిగూర్చిన వర్తమాన వాక్యము మా వలన అంగీకరించినప్పుడు, మనుష్యుల వాక్యమని యెంచక అది నిజముగా ఉన్నట్టు దేవుని వాక్యమని దానిని  అంగీకరించితిరి. ... ఆ వాక్యమే విశ్వాసులైన మీలో కార్యసిద్ధి కలుగజేయుచున్నది" (1 థెస్స. 2:13); "మేము ప్రభువు మాటను బట్టి మీతో చెప్పున దేమనగా" (1 థెస్స. 4:15) అని కూడా అన్నాడు.

హెబ్రీయులకు వ్రాసిన పత్రికచే క్రొత్త నిబంధన అంతా దేవుని వాక్యముగా ప్రకటింపబడింది: "పూర్వకాలమందు నానాసమయములలోను నానావిధములుగాను ప్రవక్తలద్వారా మన పితరులతో మాటలాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతో మాటలాడెను" (హెబ్రీ. 1:1, 2).

## "దైవ ప్రేరేపణను" గూర్చిన సూక్ష్మ పరిశీలన

బహిర్గతంగాను, అంతర్గతంగాను బైబిలులో తెలుపబడిన ప్రేరణా భావనతో దైవ ప్రేరేపణను గూర్చి చెప్పబడే పలు సిద్ధాంతాలు సరితూగవు. బైబిలు దైవ/మానవ గ్రంథమైయుంది. కేవలము ఒక శాస్త్రి బల్లవద్ద కూర్చుండి బైబిలు వ్రాసినట్టు కొందరు చూస్తారు, వారు బైబిలును మానవ గ్రంథంగా చూస్తారు. ఇతరులైతే మాటకు మాట ఆత్మ చెప్పుతూ ఉండగా, శాస్త్రి కేవలం వ్రాసినట్టు చిత్రిస్తారు; వారు బైబిలును శుద్ధంగా దైవికమైన గ్రంథమని చూస్తారు. శాస్త్రి తన బల్లవద్ద కూర్చుండి వ్రాయడాన్నీ, పరిశుద్ధాత్మ సత్యాన్ని బయలుపరచుతూ వ్రాతను పర్యవేక్షించడమనే రెండింటిని చూడడం సమంజసంగా ఉంటుంది. తన సొంత భాషాజ్ఞానంలోనుండి పదాలు, తన సొంత శైలిలో, బయలుపరచ బడిన సత్యాలను, తాను అంతకముందుగా ఎరిగిన వాస్తవాలతోపాటు వ్రాశాడు. ఆత్మ అంగీకారంతో జతకూడిన ఆలోచనలను, పదాలను మాత్రమే అతడు వ్రాశాడు. ఏదియెలాగున్నా, సమకాలిక పరిస్థితిలో ఏర్పడిన అవసరాలను తీర్చే వర్తమానాన్ని అతడు వ్రాశాడు.

బైబిలు తన భాగాలన్నింటిలో దైవ ప్రేరేపితమైనట్టు చెప్పుకొంటుంది. "దైవజనుడు సన్నద్ధుడై ప్రతి సత్కార్యమునకు పూర్ణముగా సిద్ధపడియుండునట్లు దైవావేశమువలన కలిగిన ప్రతిలేఖనము, ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది" (2 తిమోతి 3:16, 17) అని పౌలు ప్రకటించాడు. పౌలు ద్వితీయోపదేశకాండము 25:4 మరియు లూకా 10:7నుండి పేర్కొన్నాడు, రెండింటిని "లేఖన"మన్నాడు (1 తిమోతి 5:18). అతడు ఈ విధంగా సంపూర్ణమైన లేక నిండైన క్రొత్త, పాత నిబంధనలకు విస్తరించిన దైవ ప్రేరేపణను స్థిరపరచాడు.

సత్యాన్ని వ్యక్తపరచే మాటలను దేవుడు అదుపులో ఉంచుకున్నట్టు బైబిలు ఉద్ఘాటిస్తుంది. ఇది బైబిలు "ఉక్త లేఖనాలు" అని అనడానికి ఋజువుకాదు కాని, దానికి దైవాధికార పూర్వకమైన పైవిచారణ వుంది. "అప్పుడు యెహోవా చేయి చాపి నా నోరుముట్టి ఈలాగు సెలవిచ్చెను – 'ఇదిగో నేను నీ నోట నా మాటలు ఉంచి యున్నాను' " అని యిర్మీయా చెప్పాడు (యిర్మీయా 1:9). ఈ క్రింది లేఖన భాగాలలో అలాటి దైవ ప్రేరేపణయే ఉన్నట్టు చెప్పబడింది: నిర్గమ. 4:10, 14, 15; ద్వితీయో. 18:18–20; 2 సమూ. 23:1, 2; యెషయా 1:10; యెహెజ్కేలు 2:7; 3:4, 10; దానియేలు 10:9–11; హోషేయ 1:1; యోవేలు 1:1. ప్రభువైన యేసు తన శిష్యులను ఈ క్రింది వాగ్దానంతో పంపాడు:

> వీరికిని అన్యజనులకును సాక్ష్యార్థమై నా నిమిత్తము మీరు అధిపతులయొద్దకును రాజులయొద్దకును తేబడుదురు. వారు మిమ్మును అప్పగించునప్పుడు, -ఏలాగు మాటాడుదుము? ఏమి చెప్పుదుము? అని చింతింపకుడి; మీరేమి చెప్పవలెనో అది ఆ గడియలోనే మీకనుగ్రహింపబడును. మీ తండ్రి **ఆత్మ** మీలో ఉండి మాటలాడుచున్నాడే గాని మాటలాడువారు మీరుకారు (మత్తయి 10:18-20).

బైబిలు మాటలతోపాటు (మౌఖిక ప్రేరేపణ) ప్రేరేపింపబడినదైనట్టు పౌలు నేరైన క్లెయిం ఇలా పలుకుతూ చేశాడు,

> దేవునివలన మనకు దయచేయబడిన వాటిని తెలిసికొనుటకై మనము లౌకికాత్మను కాక దేవుని యొద్దనుండి వచ్చు ఆత్మను పొందియున్నాము. మనుష్యజ్ఞానము నేర్పు మాటలతో గాక **ఆత్మ** సంబంధమైన సంగతులను ఆత్మ సంబంధమైన సంగతులతో సరిచూచుచు, **ఆత్మ** నేర్పు మాటలతో వీటిని గూర్చియే మేము బోధించుచున్నాము (1 కొరింథీ. 2:12-13).

మాటలు ఎన్నిక చేయడంలో నామవాచకమువలన సూచింపబడిన (ఏక లేక బహు) వచనాలు, మరియు క్రియావాచకము యొక్క కాలాలు పరిశుద్ధాత్ముని అదుపులో చేయబడేటంత ప్రాముఖ్యమైయున్నట్టు బైబిలు చూపుతుంది. కొంతమంది క్రొత్త నిబంధన లేఖకులు కీలకమైన వాదనలకు ఒక్క అర్థము, వచనము, క్రియా కాలంగల మాటను ఆధారం చేసికొన్నారు. పునరుత్థానాన్ని గూర్చిన వివరణను క్రియావాచకము యొక్క కాలంమీద ఆధారం చేశాడు. తండ్రిని గూర్చి ఆయన, “నేను అబ్రాహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, యాకోబు దేవుడనై యున్నాను” అన్న మాటలను పేర్కొని, వారు చావలేదని ఆయన అర్థం చెప్పాడు (మత్తయి 22:32). ఆది. 12:7లో దేవుడు క్రీస్తును సూచించాడని చెప్పడానికి, ‘‘సంతానములు’’ అని బహువచనం వాడలేదని, “సంతానము” అని ఏకవచనమే ఉపయోగించాడని పౌలు ఎత్తి చూపాడు (గలతీ. 3:16).

## దైవ ప్రరేపణకు కొన్ని రుజువులు

బైబిలు దైవ ప్రేరేపితమని చెప్పుకొన్న దాన్ని కొన్ని రుజువులు బలపరుస్తున్నాయి. బైబిలు ఉనికికి దైవ మూలమే కారణమని చెప్పిన చాలినంత వివరణతో ఏకీభవించిన రుజువు తెలుపుతుంది.

### బైబిలు ఉనికి, అనువాదం, ప్రచారం

బైబిలు దైవ ప్రేరేపితమని చెప్పడానికి, నిరవధికమైన దాని ఉనికి, అనువాదం, ప్రచారతే సాక్ష్యంగా ఉన్నాయి. నశించే కాలపు శక్తుల ప్రభావాన్ని ఎదుర్కొని బైబిలు సజీవంగా ఉంది. మోషే కాలంనుండి నేటివరకు (దాదాపు 3,500 సంవత్సరాలు) అశ్రద్ధ, చెడిపోయే శక్తులను దాటి నిలిచియుందనడం బహు విశేషం. ప్రాచీన కాలంలో

రాయబద్ధ పుస్తకాలు కొద్దిగాను, సంఖ్యలో పరిమితము చేయబడియుండడం వాస్తవం ఎందుకంటె, అవి చేతి వ్రాతల్లో ఉండేవి. ఈ ప్రాచీన గ్రంథాలు అగ్నిని, తుఫానులను, కీటకములను, క్షయమైపోవడాన్ని అశ్రద్ధను, చివరికి శత్రువులను సహా ఎదుర్కొన్నాయి. సజీవంగా ఉన్న బైబిలుతో – అనేక చేతి ప్రతులు, పాఠాంతరాలు, కొటేషన్లు అత్యధికంగా ధృవీకరించి నిలిచి ఉండడం ఆశ్చర్యకరం.

బైబిలు అనేక విమర్శలను, విచారణలను ఎదుర్కొని నిలిచింది. రోమా చక్రవర్తుల కాలంనుండి కమ్యూనిష్టు ప్రభావం ఉన్న దేశాల్లో ఇటీవలవరకు బైబిలును అంత మొందించాలన్న ప్రయాసలను ఎదుర్కొని అది సజీవంగానే ఉంది. అది హింసింపబడింది, బహిష్కరింపబడింది, కాల్చబడింది కూడా. గ్రంథాల మధ్య అది హతసాక్షి, అయితే విజయవంతంగా నిలిచింది మరియు దాని పలుకుబడిలోను, పంపణీలోను ప్రబలింది. ప్రాచీన తాత్వికులైన సెల్సస్ మరియు పోర్ఫిరీ కావించిన వినాశకరమైన విమర్శల తరువాత బైబిలు వెయ్యి సంవత్సరాల నెమ్మదికరమైన ఉనికిని అనుభవించింది. ఇతర గ్రంథం ఏదీ పొందని ఘనమైన గౌరవాన్నిది మానవులచే అందుకుంది. వెయ్యి సంవత్సరాల తరువాత, థామస్ హాబ్స్ (1588–1679) మరియు బారుకు స్పనోజాలు (1632–77) తమ విమర్శలతో దానిపై విరుచుకుపడ్డారు. జీన్ ఆస్ట్రూచే (1684–1766) తీవ్రమైన వ్యతిరేకతను అత్యల్పమైన వివరాలతో ఎదుర్కొంది. "ఏ యితర పుస్తకం కూడా అంతగా నరకబడేలా, కోయబడేలా, పరీక్షింపబడేలా, అపహసింపబడలేదు" అని బెర్నార్డ్ రామ్ అన్నాడు.[2] బైబిలును హింసించడంవలన అనేకులు దాన్ని సమీపింప వీలులేకుండ చేయబడినా, విరోధ బుద్ధితో చేయబడిన విమర్శలవలన అనేకులు తమ విశ్వాసాన్ని పోగొట్టుకున్నా, వ్రాయబడిన గ్రంథాలన్నిటిలో అత్యధికంగా ప్రచురింపబడుతున్న గ్రంథ రాజం బైబిలే.

అన్నిటికంటే ఎక్కువగా తర్జుమా చేయబడిన గ్రంథం కూడా బైబిలే (హెబ్రీ పాత నిబంధనను గ్రీకులోనికి చేయబడిన సెప్టూజంట్ క్రీ.పూ. రమారమి 250 ప్రాంతంలో తర్జుమా చేయబడింది). అనువాదం చేయబడ్డ మొట్టమొదటి గ్రంథం బైబిలే. ఉనికిలో ఉన్న ఏ గ్రంథం కంటెను బైబిలును అనేక భాషల్లో తర్జుమా చేయడంలోగాని, వ్యాఖ్య చేయడంలోగాని మించినదైయుంది. బైబిలు దైవ ప్రేరేపితమైనదని చెప్పుకొనడాన్ని ఈ వాస్తవాలు బలపరుస్తాయి.

**బైబిలు కథనం యొక్క ఏకత్వము మరియు కొనసాగింపు**

ఒక సీసాలోని మందు పేరుకు తగినట్టు అది ఉందో లేదో తెలిసికొనే ఒకే మార్గం దానిలోని వస్తువును పరిశీలించడమే. అలాగే ఒక విద్యార్థి బైబిలు నిజంగా దేవుని గ్రంథమో కాదో అందులోని విషయాలను పరీక్షించి మాత్రమే తెలుసుకోగలడు.

**బైబిలు, ఒక గొప్ప అద్భుతం.** బైబిలు రచనలయొక్క ఏకత్వము వాటి కొనసాగింపు, మానవాతీతమైన మేధ మార్గదర్శకత్వాన తయారీ చేయబడినట్టు సూచిస్తాయి. నలభైమంది మనుష్యులు, అనేక దేశాలలో నివసిస్తూ, ఆయా వృత్తులు చేసికొంటూ, ఆయా విద్యా పూర్వ చరిత్రలు కలిగి, పదిహేను శతాబ్దాలలోని ఆయా కాలాల్లో బ్రతికియుండి, వారికి

వారు కథలోని కొద్ది భాగాలను వ్రాశారన్న సంగతిని ఊహించి చూడు. ఈ భాగాలను ఏకంగా చేర్చినప్పుడు రమ్యంగానూ, గంభీరంగానూ సంపూర్ణమౌతుంది. ప్రతి భాగము మరొకదానితో కొనసాగింపబడి సంపూర్ణ కథయైనది. అలాటి సంగతి ఎప్పుడైనా సాధ్యమైయున్నట్టయితే, ఆ రచయితలందరును ఒకే ఆలోచనచేత నడిపింపబడ్డారన్నది విదితమౌతుంది.

**రచనలో యిమిడియున్న జనులు, సమయము.** జీవితంలోని ప్రతి వర్గానికి చెందిన నలభై మంది లేఖకులు – మోషే, ఒక రాజకీయ నాయకుడు, ఐగుప్తునందు విద్యాభ్యాసము చేసినవాడు; యెహోషువ, ఒక సైన్యాధిపతి; సొలొమోను, ఒక రాజు; ఆమోసు, ఒక గొఢ్లకాయువాడు; దానియేలు ఒక ప్రధానమంత్రి; నెహెమ్యా, ఒక గిన్నె అందించేవాడు; లూకా, ఒక వైద్యుడు; మత్తయి, సుంకం వసూలు చేసేవాడు; పేతురు, చేపలు పట్టుకునే వాడు; పౌలు, ఒక రబ్బీ; మరియు యితరులు – అరవైయ్యారు పుస్తకాలు లేక పత్రికలు వ్రాయడానికి దాదాపు పదహేను వందల సంవత్సరాలు పదహారు తరాల కాలం పట్టిందని ఊహించి చూడు. వారు ఆయా స్థలాలనుండి వ్రాశారు – మోషే, అరణ్యంలో; యిర్మీయా, గోతిలో; దావీదు, కొండ ప్రక్కగా, రాజనగరులో; పౌలు, చెరసాల గోడల మధ్య; లూకా, సముద్రము లోను, భూమిమీదను ప్రయాణం చేస్తుండగా; యోహాను, పత్మాసు ద్వీపంలో పరవాసిగా ఉండగా వ్రాశారు. అత్యధికమైన సంతోషంలో ఉన్నప్పుడును, దుఃఖంలో మునిగి యున్నప్పుడును వ్రాశారు. వారు హెబ్రీ, గ్రీకు, అరామీ భాషల్లో వ్రాశారు. వందలకొలది వివాదాత్మకమైన అంశాల మీద వారు వ్రాశారు. ఈ రచయితలందరు మానవుని కథను అవిచ్ఛిన్నంగా విప్పి చెప్పారు – అతని ఆరంభము, పతనము, విమోచన, నిత్య గమ్యము అనేవి – ఆదికాండంనుండి ప్రకటన గ్రంథంవరకు కొనసాగుతూనే ఉన్నాయి.

**ఒక కేంద్రీకృతమైన సత్యము లేక పెంపొందించబడిన కథ.** ఒక కేంద్రీకరించిన సత్యాన్ని బైబిలు పెంపొందించి, నిర్వహించిన విధానమే బైబిలు దేవుని గ్రంథం అనడానికి రుజువుగా ఉంది. తాత్విక, మత సంబంధమైన విధానాలు ఒక మనిషి జీవిత కాలంలోని మనస్సుకు సంబంధించినవై ఉంటాయి. అది అలాగైయున్నప్పుడు, ఏకత్వం ఎలా నిర్వహింప బడుతుందో ఆలోచనలు ఎలా సమన్వయంగా కలుపబడుతుంటాయో తేలికగా గ్రహించవచ్చు. బైబిలు అనేకమంది మనుష్యులు వందలకొలది సంవత్సరాలుగా చేసిన పనికి ఫలితమైయున్నది. అది ఒక మానవ మనస్సువలన కలిగిందో, ఒక్క జీవిత కాలంలో ఏర్పడినట్టిదో కాదు. దాని కథ అభివృద్ధిలోని ఒక అంతస్థునుండి మరియొక దానికి – ఆదాము హవ్వల పతనంనుండి సంఘ స్థాపన, ఏదెనులో కోల్పోయిన జీవవృక్షము యొక్క పునరుద్ధరణవరకు వృద్ధి చెందింది. దాస్యపు కాలము, ఐక్యరాజ్య కాలము, విభాగ రాజ్య కాలము, చెర కాలము అనేవాటిగుండా అంచెలంచెలుగా అది వృద్ధిపొందింది. ఈ కార్యసిద్ధి యేసు జన్మ, ఆయన జీవితము, ఆయన మరణము, ఆయన పునరుత్థానము, పరిశుద్ధాత్మను పంపడము, సంఘ స్థాపనము స్థిరపరచబడడమనే వాటిగుండా కొనసాగింది. ఆదికాండంలో పోగొట్టుకొన్న పరదైసు ప్రకటనలో తిరిగి సంపాదించబడింది. బైబిలు స్వతంత్ర రచనల సేకరణలతో కూడిన గ్రంథం కాదు, ఒక దానిమీద ఒకటి ఆధారపడిన

రచనలు ఒకటిగా కూర్చబడింది. అద్భుతమైన ఏకత్వము మొత్తాన్ని ఒకటిగా బంధిస్తుంది.

**పాత నిబంధన క్రొత్త నిబంధనచే కొనసాగింపబడింది.** పాత నిబంధన మెస్సీయాను గూర్చిన వాగ్దానాలతో ముగింపబడగా క్రొత్త నిబంధన ఆయన రాకతో ఆరంభమవ్వడాన్ని ఒకడు గమనించినప్పుడు, పాత, క్రొత్త నిబంధనలకున్న బంధము విదితమైయుంటుంది. " 'ఇదిగో నాకు ముందుగా మార్గము సిద్ధపరచుటకై నేను నా దూతను పంపుచున్నాను; మీరు వెదకుచున్న ప్రభువు, అనగా మీరు కోరు నిబంధన దూత, తన ఆలయమునకు హఠాత్తుగా వచ్చును; ఇదిగో ఆయన వచ్చుచున్నాడని' సైన్యములకు అధిపతియగు యెహోవా సెలవిచ్చుచున్నాడు" (మలాకీ 3:1). మలాకీ మెస్సీయా కొరకును, ఆయనకు ముందుగా వచ్చువాని కొరకును ఎదురు చూచేలా చేస్తుంది. "యెహోవా నియమించిన భయంకరమైన ఆ మహాదినము రాకమునుపు నేను ప్రవక్తయగు ఏలీయాను మీయొద్దకు పంపుదును. నేను వచ్చి, దేశమును శపించకుండునట్లు అతడు తండ్రుల హృదయములను పిల్లల తట్టును పిల్లల హృదయములను తండ్రుల తట్టును త్రిప్పును" అని సైన్యములకు అధిపతియగు యెహోవా చెప్పినట్టును కోట్ చేయబడింది (మలాకీ 4:5, 6). మలాకీ విడిచిపెట్టిన స్థలంలో నాలుగు సువార్త రచనలు ప్రారంభించి మెస్సీయాను గూర్చియు ఆయనకు ముందుగా పంపబడిన వాని గూర్చియు తెలియజేశాయి. "దేవుని కుమారుడైన యేసు క్రీస్తు సువార్త ప్రారంభము" అంటూ మార్కు బాప్తిస్మమిచ్చు యోహాను రాకను గూర్చి చెప్పసాగాడు (మార్కు 1:1). "**ప్రభువు** కొరకు ఆయత్తపడియున్న ప్రజలను సిద్ధపరచుటకై ఏలీయాయొక్క ఆత్మయు శక్తియు గలవాడై" యోహాను వచ్చినట్టు లూకా అంటున్నాడు (లూకా 1:17).

**పాత నిబంధన క్రొత్త నిబంధనలో నెరవేర్చబడడం.** "... **ప్రభువు** తన ప్రవక్తద్వారా పలికిన మాట నెరవేరునట్లు ఇదంతయు జరిగెను" అని మాటి మాటికి పలుకబడిన మాటలయందు పాత, క్రొత్త నిబంధనలకు మధ్యగల బంధము విదితమౌతుంది (మత్తయి 1:22; 2:5, 15, 17, 23; 3:3; 4:14 లను చూడు). బైబిలు ఆరంభ భాగాలు క్రీస్తును, ఆయన రాజ్యాన్ని ఎదురు చూస్తూ వ్రాయబడ్డాయి. తరువాత భాగాల్లో అవి వాస్తవాలలోనికి తేబడ్డాయనే నిశ్చయంతో రాయబడ్డాయి. పేతురు యిలా ప్రకటించాడు,

> మీకు కలుగు ఆ కృపనుగూర్చి ప్రవచించిన ప్రవక్తలు ఈ రక్షణనుగూర్చి పరిశీలించుచు, తమయందున్న క్రీస్తు **ఆత్మ** క్రీస్తు విషయమైన శ్రమలనుగూర్చియు, వాటి తరువాత కలుగబోవు మహిమలనుగూర్చియు ముందుగా సాక్ష్యమిచ్చునపుడు, ఆ **ఆత్మ**, యే కాలమును ఎట్టి కాలమును సూచించుచువచ్చెనో దానిని విచారించి పరిశోధించిరి. పరలోకమునుండి పంపబడిన పరిశుద్ధాత్మవలన మీకు సువార్త ప్రకటించినవారిద్వారా మీకిప్పుడు తెలుపబడిన యీ సంగతులవిషయమై, తమ కొరకు కాదు గాని మీకొరకే తాము పరిచర్య చేసిరను సంగతి వారికి బయలు పరచబడెను; దేవదూతలు ఈ కార్యములను తొంగిచూడ గోరుచున్నారు (1 పేతురు 1:10-12).

ఏకత్వము, కార్యసిద్ధి, అవిచ్ఛిన్నత అనేవి ఎంత గొప్పగా ఉన్నాయంటే అవి బైబిలు మానవాతీతమైన, నిబద్ధతా పూర్వకమైన మనస్సువలన రూపొందింది అనే విషయాన్ని

నిరూపిస్తున్నాయి. ఈ లక్షణాలు పాత, క్రొత్త నిబంధనలు జతగా నిలిచేటట్లు, లేక జతగా భంగపడేటట్లు ఏర్పడ్డాయి.

ఒకే అంశాన్ని గురించిన, చారిత్రక, తాత్విక, సాహిత్యక వివాదాలను పదింటిని కనుక తీసుకున్నట్లయితే సమన్వయానికి రావడం కష్టం. అతడు గ్రహించిన పది అంశాలూ ఒకేదానినుండి మరొకటి కొనసాగవు!

## ముగింపు

బైబిలు దేవునిచే ప్రేరేపింపబడింది. పరిశోధన చేయడానికి యిష్టమున్న వారెవరికైనా ఆ వాస్తవానికి తగిన రుజువును యిస్తుంది. క్రీస్తును గూర్చినట్టి, రక్షణను గూర్చినట్టి సందేశాన్ని తరతరాలకు అందించడానికి అది సజీవంగా ఉంది.

---

సూచనలు

[1]René Paché, *The Inspiration and Authority of Scripture*, trans. Helen I. Needham (Chicago: Moody Press, 1969), 90. [2]Bernard Ramm, *Protestant Christian Evidences* (Chicago: Moody Press, 1957), 233.